# BBC LEARNING ENGLISH
# Essential English Conversation
## ఆహారం : నీకేది ఇష్టం?

**కల్యాణి**

హలో! బాగున్నారా? Essential English Conversation లకి స్వాగతం! ఇంగ్లీషులో మాట్లాడుకోవడానికి తప్పనిసరి ఐన విషయాలని మీరిక్కడ నేర్చుకుంటారు. నా పేరు కల్యాణి. మీకు ఇష్టమైన ఆహారం గురించి మాట్లాడ్డం ఎలాగో ఇప్పుడు నేర్చుకుందురు గాని.

ఇదిగో … వీరిద్దరూ ఏం మాట్లాడుకుంటున్నారో ఒకసారి విని చూడండి.

***Sian***
*Hi Jim, what's your favourite food?*

***Jim***
*My favourite food is chicken. How about yours?*

***Sian***
*Mine is fruit.*

**కల్యాణి**

కాస్త కష్టంగా ఉందా … మరేం పర్లేదు, దాన్ని చిన్న చిన్న ముక్కలుగా చేసి చూద్దాం ఉండండి …

మొట్టమొదటా … Jim కి ఇష్టమైన 'favourite' ఆహారం ఏదని Sian అడిగింది.

*What's your favourite food?*

Jim తనకి ఇష్టమైన ఆహారం కోడి మాంసం 'chicken' అని చెప్పాడు. విని మీరూ అనండి.

*My favourite food is chicken.*

**కల్యాణి**

మీకు ఇష్టమైన ఆహారం గొర్రె మాంసం అయితే 'lamb' అని లేదా just మాంసం 'meat' అనీ చెప్పొచ్చు.

*My favourite food is lamb.*

*My favourite food is meat.*


© British Broadcasting Corporation 2017

**కల్యాణి**

తర్వాత అతను Sian గురించి ఆ విషయమే కనుక్కోవాలనుకున్నాడు. అలా అదే ప్రశ్న అడిగేందుకు, మీరు 'నీ సంగతేమిటి?' 'How about yours?' అని అడగొచ్చు. విని మీరూ అనండి.

*How about yours?*

**కల్యాణి**

ఇష్టమైన ఆహారం గురించే మాట్లాడుతున్నాం అని తెలుసు గనక, Sian ప్రత్యేకంగా 'My favourite food' అంటూ మళ్లీ చెప్పనక్కర లేదు. Just, నాది (అంటే ఇక్కడ నాకిష్టమైనది అని) అర్ధం.'Mine' is 'fruit', పళ్లు అని చెప్పింది. విని మీరూ అనండి.

*Mine is fruit.*

**కల్యాణి**

మీకు ఇష్టమైన ఆహారం 'banana' అరటి పండు అని లేదా 'mango' మామిడి పండు అనీ కూడా చెప్పొచ్చు.

*Mine is banana.*

*Mine is mango.*

**కల్యాణి**

ఇదిగో ఇక్కడ వీళ్లు కూడా ఇష్టమైన ఆహారం గురించి ఒకరినొకరు అడిగి తెలుసుకుంటున్నారు. వినీ, మీరెలా అన్నారో గుర్తు చేసుకోండి.

Michaelకి ఇష్టమైన ఆహారం 'potatoes' ఆలుగడ్డలు. Amandaకి 'fish' చేపలంటే ఇష్టం.

*Hi Michael, what's your favourite food?*

*My favourite food is potatoes.*

*Mine is fish.*

Jennyకి ఉడికించిన ఆహారం జావ 'stew' అంటే ఇష్టం. Andrew ఇష్టమైన ఆహారం 'porridge' అంబలి.

*Hi Jenny, what's your favourite food?*
*My favourite food is stew. How about yours Andrew?*
*Mine is porridge.*


© British Broadcasting Corporation 2017

**కల్యాణి**

సరే, మళ్లీ చేసి చూద్దామా? ఇప్పుడు ఈ ఇంగ్లీష్ వాక్యాల్ని విన్నాక మీరూ అనండి.

*What's your favourite food?*
*My favourite food is chicken*
*How about yours?*
*Mine is fruit*

**కల్యాణి**

సరే, ఈ ఇంగ్లీష్‌ని మీరెంత బాగా గుర్తు పెట్టుకున్నారో చూద్దాం! ఏదీ, ఈ తెలుగు వాక్యాల్ని ఇంగ్లీష్‌లో అనండి.

మీకు ఇష్టమైన ఆహారం ఏది?

*What's your favourite food?*

నాకు ఇష్టమైన ఆహారం మాంసం.

*My favourite food is meat.*

మరి నీ సంగతేమిటి?

*How about yours?*

నాకు పళ్లు అంటే ఇష్టం.

*Mine is fruit.*

**కల్యాణి**

Fantastic – ఇంగ్లీష్‌లో ఇష్టమైన ఆహారం గురించి ఎలా మాట్లాడాలో ఇప్పుడు మీకు తెలిసింది కదా. మరి Sian ప్రశ్నకు జవాబివ్వండి.

*What's your favourite food?*

*Mine is fruit.*

**కల్యాణి**

Great, ఇప్పుడు పూర్తిగా మరోసారి విని మీ జవాబులు సరి చూసుకోండి.

***Sian***
*Hi Jim, what's your favourite food?*


© British Broadcasting Corporation 2017

***Jim***
*My favourite food is chicken. How about yours?*

***Sian***
*Mine is fruit.*

**కల్యాణి**

Well done! భలే చక్కగా చేశారే. ఇప్పుడు ఇంగ్లీష్‌లో ఇష్టమైన ఆహారం గురించి చెప్పగలరూ, ఎదుటి వారిని కనుక్కోగలరు. ఇక మిత్రులతో కలిసి ఈ ఇంగ్లీష్ అభ్యాసం చేస్తూ ఉండండి. మరిన్ని విషయాల్ని తెలుసుకోడానికి Essential English Conversation లలో మమ్మల్ని మళ్లీ కలవండి. Bye!


© British Broadcasting Corporation 2017